మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 9.5.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+8+4 Pages: 10+8+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 335 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline








పటాన్‌చెరు కేసీఆర్ రోడ్‌షోకు హాజరైన జనవాహిని. (ఇన్‌సెట్) నర్సాపూర్ రోడ్‌షోలో బస్సు, ఇతర వాహనాలపైకి ఎక్కి కేసీఆర్ ప్రసంగం వింటున్న స్థానికులు

# ఐదు నెలల్లోనే అంతా ఆగమాగం

## అన్నింట్లోనూ కాంగ్రెస్ విఫలం

కరెంటు కోతలు.. మళ్లా పాతరోజులు

- తరలివెళ్తున్న పరిశ్రమలు, పెట్టుబడులు.. స్క్వేర్‌ఫీట్‌కు రూ. 75 కడితేనే పర్మిషన్
- కాంగ్రెస్ ఒక్క హామీ కూడా నెరవేర్చలే.. బీజేపీ ఎజెండాలో ఉండేది పేదలు కాదు
- బీఆర్‌ఎస్ 2 సార్లు గెలిపించినా.. ఏం ఆశించి మదన్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి పోయిండు?

› 2

నర్సాపూర్, దుండిగల్, పటాన్‌చెరు రోడ్‌షోలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్

"మోదీ, బీజేపీ ఎజెండాలో పేదల కష్టాలు ఉండవు. ధనికుల బాధలు మాత్రమే ఉంటాయి. అంబానీలు, పెద్దపెద్ద కార్పొరేట్లకు 15లక్షల కోట్లు మాఫీ చేశారు. ఎల్ఐసీ, రైల్వే, విమానాశ్రయాలు, ఓడరేవులను ప్రైవేటు పరం చేస్తున్నారు.

వ్యవసాయం చేసినవాళ్లు, పొలం దున్నిన వారికే రైతుబంధు ఇస్తామంటున్నరు. మేం అందరికీ ఇచ్చాం. నాట్లు వేసేటప్పుడు వెయ్యాల్సిన రైతుబంధును కోతలు, కల్లాలు అయినాక వేస్తారా? ఇంతకుమించి జోక్ ఏమైనా ఉంటదా? -కేసీఆర్

- తడిసిన ధాన్యం కొనాలని రోడ్డెక్కిన రైతన్న



యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం జూలూరు గ్రామ శివారులో ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేస్తున్న రైతులు

## మా వడ్లు కొనేది ఇంకెప్పుడు?

- వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై అన్నదాతల కన్నెర్ర
- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే మా వడ్లు నీళ్లపాలు
- పలుచోట్ల రోడ్లపై బైఠాయించి రైతుల ఆందోళన › 7
- సర్కారుకు మా ఉసురు తగుల్తది: రైతు లింగయ్య

## చీకట్లో చందానగర్

- ఏకంగా 24 గంటల పాటు కరెంటు లేక చీకటి
- పట్టించుకోని సర్కారు.. స్పందించని సిబ్బంది
- సబ్‌స్టేషన్ ముందు ధర్నా చేసిన ప్రజలు › II





భారీ వర్షం కురిసినా

## హైదరాబాద్‌లో కరెంటు పోలేదు

మీట్ ది ప్రెస్‌లో మంత్రి కోమటిరెడ్డి

› II

# వానకాలం రైతుబంధు లేనట్టే?!

- రైతుబంధా? రైతు భరోసానా? స్పష్టత లేదు
- జూన్‌లో ప్రారంభంకానున్న వ్యవసాయ పనులు
- ఆగస్టులోగా పెట్టుబడి సాయం అందితేనే లాభం
- ఏటా ఆగస్టులోనే అందించిన కేసీఆర్ ప్రభుత్వం
- వానకాలం రైతు భరోసాకు 12 వేల కోట్లు కావాలి
- రైతు రుణమాఫీకి రూ.40 వేల కోట్లు అవసరం

హైదరాబాద్, మే 8(నమస్తే తెలంగాణ): మరో నెలలో వానకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతుబంధు పంపిణీపై నీలినీడలు కమ్ముకున్నాయి. యాసంగి సీజన్ రైతుబంధు పంపిణీలో తీవ్ర జాప్యం చేసిన కాంగ్రెస్ సర్కార్.. వానకాలం సీజన్‌లోనైనా సక్రమంగా ఇస్తుందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వానకాలం సీజన్‌కు రైతుబంధు కింద పాత పది వేలు ఇస్తుందా? రైతుభరోసా › IIవ పేజీలో

### 2 నెలల్లో 52 వేల కోట్లు సాధ్యమా?

వానకాలం సీజన్‌కు సంబంధించిన పెట్టుబడి సాయం జూన్‌లో మొదలుపెట్టి ఆగస్టు వరకు పూర్తి చేయాలి. కేసీఆర్ ప్రభుత్వం గత వానకాలం రైతుబంధు పంపిణీ జూన్ 26న ప్రారంభించి ఆగస్టు 23నాటికి పూర్తి చేసింది. దీనికితోడు ఆగస్టు 15లోగా రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీద ఒట్లు పెడుతున్నారు. రుణమాఫీ కోసం సుమారు రూ.40 వేల కోట్లు అవసరమని అంచనా. ఈ విధంగా ఆగస్టులోగా రుణమాఫీ పూర్తి చేయడం, పెట్టుబడి సాయం అందించడం అనే లక్ష్యాలను చేరుకోవాలంటే ప్రభుత్వానికి దాదాపు రూ.52 వేల కోట్లు అవసరం. రానున్న రెండు నెలల్లో ప్రభుత్వానికి రూ.52 వేల కోట్ల ఆదాయం సమకూరడం అసాధ్యమని ఆర్థికరంగ నిపుణులు చెప్తున్నారు.

## బీఆర్‌ఎస్‌కే బీసీలు జై

- కలిసొస్తున్న అభ్యర్థుల ఎంపిక › 3
- ఆరు టికెట్లు ఇచ్చిన కేసీఆర్
- కాంగ్రెస్ అభ్యర్థుల్లో ముగ్గురే
- కేసీఆర్ పరిపాలనలో బాగుపడ్డ బీసీల బతుకులు
- చేతి, కుల వృత్తులకు ఊతం
- కాంగ్రెస్, బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయాలపై వెనుకబడిన వర్గాల కన్నెర్ర
- ఎన్నికల్లో గులాబీలకే మద్దతిస్తున్న బీసీ సంఘాలు


